క్లుప్తంగా

పసుపు రైతులను ఆదుకోవాలి



తోట్లవల్లూరు: అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కోకన్వీనర్ కె.రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. పసుపు క్వింటాలుకు రూ.10 వేలు మద్దతు ధర ప్రకటించాలని, పసుపు పంటను కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారావు, జిల్లా సహాయ కార్యదర్శి శివశంకరరావు, మండల అధ్యక్షుడు సీహెచ్‌వీ సుబ్బారావు, శీలం ప్రకాశరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

పెదపారుపూడి: జగనన్న కాలనీల్లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని తహసీల్దార్ వి.నాగభూషణం, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎం.నాగిరెడ్డి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గృహ నిర్మాణాలపై ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవోలు మాట్లాడుతూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం అందిస్తున్న మెటీరియల్ తీసుకుంటున్నారు గాని నిర్మాణ పనులు ప్రారంభించటం లేదన్నారు. హౌసింగ్ ఏఈ మల్లిఖార్జునరావు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు రూ.6.63 లక్షలు పంపిణీ



పామర్రు: పాల ఉత్పత్తిదారుల అభ్యున్నతే ధ్యేయంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తోందని పామర్రు పాల సేకరణకేంద్రం అధ్యక్షుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక పాల సేకరణకేంద్రంలో పాల ఉత్పత్తి దారులు మంగళవారం నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 195 మంది పాల ఉత్పత్తి దారులకు రూ.6,63,291 నగదును పంపిణీ చేశామన్నారు. గతంలో ఒక లీటరు పాలకు రూ.78 ఉండగా ప్రస్తుతం రూ.80 అయిందన్నారు. ఈ కార్యక్రమంలో వేతన కార్యదర్శి ఏ.శ్రీహరి, సంఘ డైరెక్టర్లు, పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన



గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. స్థానిక కేటీఆర్ మహిళా కళాశాలలో జరిగిన ఈ జాబ్ మేళాలో రాష్ట్రానికి చెందిన వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా మొత్తం 41 మందికి ఉద్యోగాలు లభించాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గాయత్రి, నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహకులు పి.మధు, ఇడి సుజిత్, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ శేషుబాబు, నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో దోమల నివారణకు మంగళవారం చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ వసంతల సత్యవతి ఆధ్వర్యంలో మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల నివారణ మందు చల్లారు. ఎండ తీవ్రత నేపథ్యంలో దోమల నివారణ మందు మురుగునీరు, చెట్ల తుప్పలు ఉన్న చోట్లలో చల్లడం వలన అవి బయటకు వచ్చి ఎండకు చనిపోతాయన్నారు. ఎంపీటీసీ గుజ్జుల చైతన్యజ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు గుజ్జుల లాజరు, వసంతల కృష్ణ పాల్గొన్నారు.

సమన్వయంతో అభివృద్ధి చేద్దాం

మండల సమావేశాల్లో ప్రజాప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రామిశెట్టి సత్యన్నారాయణ

ముదినేపల్లి రూరల్ : ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేద్దామని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నా రు. మంగళవారం నిర్వహించిన ముదినేపల్లి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో అత్యధికంగా విస్తీర్ణం, జనాభా కలిగియున్న మండలాన్ని విద్యాపరంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా సర్పంచ్‌లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలిన సూచించారు. దేవరం అన్న వరం డ్రెయిన్‌పై వంతెన కూలినందున తాత్కలిక ఏర్పాట్లకు మండల పరిషత్ నుంచి రూ.3 లక్షలు నిధులు కేటాయించినట్టు చెప్పారు. అధికారులు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, ఎంపీడీఓ పి.మల్లీశ్వరి, తహసీల్దార్ కె.శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాధా, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అల్లా భక్షు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలి

పామర్రు(పమిడిముక్కల): వేసవి దృష్ట్యా విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎంపీపీ కాసాని వేద సుప్రజ అన్నారు. పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ మండల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. తహసీల్దార్ డి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆఫ్‌లైన్‌లో ధాన్యం అమ్మకాలు చేసినరైతులకు త్వరలో నగదు చెల్లించే విధంగా చూస్తానమని అన్నారు. నీటి వినియోగదారుల సంఘ భవనాన్ని పంచాయతీ కార్యాలయానికి అప్పగించాలంటూ గ్రామ సర్పంచ్ కలపాలరాంబాబు కోరాగా ఈ విషయమై ఇరిగేషన్ అధికారులు వచ్చి పరిశీలనలు చేసి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అగిని పర్రు ఛానల్ వద్ద రివిట్‌మెంట్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ కోట మణిరాజ్ కోరారు.ఎంపీడీవో సుధా ప్రవీణ్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో ప్రతీ ఒక్కరు గృహనిర్మాణాలు చేపట్టే్ చర్యలు తీసుకోవాలని అన్నారు. హనుమంత పురం పంచాయతీపరిధిలో ట్రాన్స్ ఫార్మర్‌కు మరమ్మత్తులు చేయాలని సర్పంచ్ రాంబాబు కోరగా విద్యుత్‌శాఖ అధికారులు పరిశీలిస్తామన్నారు. వీరంకిలాకు ఎసీఆర్ కాలనీలోని జగనన్న లేఅవుట్‌లలో గృహనిర్మాణాలకు అడ్డంగా ఉన్న స్తంబాలను తొలగించాలని హౌసింగ్ ఏఈఈ భవాని ప్రసాద్ విద్యుత్‌శాఖ అధికారులను కోరారు. ఎంఈవో శ్రీనివాస్, వైస్‌ఎంపీపీలుకొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మీర్జా దియానత్ అలీ, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

పామర్రు: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా నగదును మంగళవారం అందజేశారు. స్థానిక చాట్లవానిపురానికి చెందిన తొమ్మండ్రు ఆశీర్వాదం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద రూ.5 లక్షలు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు మృతుని భార్య సరోజినికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు అందజేశారు. మిగిలిన రూ.4.90 లక్షలను త్వరలో మృతుని భార్య బ్యాంక్ ఎకౌంట్‌లో జమ అవుతాయన్నారు. మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, విజయవాడ కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా ట్రస్టు బోర్డు సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, జువ్వనపూడి దివ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ పల్లవి, స్థానికులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు తదితరులు

దేశ భక్తి పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం సీతారామయ్య



పద్యాలు ఆలపిస్తున్న చిన్నారులు

జమీగొల్వేపల్లి (పామర్రు): యువత దేశ భక్తిని పెంపొందించుకోవాలని జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎం సీతారామయ్య అన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లిలోని శాఖ గ్రంథాలయంలో మంగళవారం దేశ భక్తి గేయాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దేశ భక్తి గీతాలను ఆలపించారు. మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి ఉషా దేవి, గ్రంథాలయ అధికారి వినాగ సురేష్, పాఠకులు విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. పామర్రులోని ద్వితీయ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులతో డ్రాయింగ్ వేయించారు. ఖోఖో ఆడించారు. గ్రంథాలయ అధికారి ఎం.ఝాన్సీరాణి పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లి గ్రంథాలయంలో మంగళవారం విజ్ఞాన శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం, వీరేశలింగం, వివేకానందుడు, రామకృష్ణ పరమహంస జీవిత చరిత్రలను విద్యార్థులకు గ్రంథపాలకురాలు షేక్ పర్వీన వివరించారు. వారిబాటలో పయనించి దేశానికి వన్నె తేవాలని కోరారు. గ్రంథాలయాల్లో ఉన్న గ్రంథాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

గుడివాడ టౌన్: స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో మంగళవారం చిన్నారులకు వేమన శతకం పద్యపోటీలు నిర్వహించారు. మొత్తం 60 మంది పైబడి విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నట్లు గ్రంథాలయ ఉద్యోగిని టి ప్రవల్లిక తెలిపారు. ఈ పోటీలో విజేతలైన విద్యార్థులకు ముగింపురోజు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, డీఆర్‌బీ ప్రసాదు, అవిర్నేని వెంకటేశ్వరరావు, గ్రంథాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్ : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి ఎస్ శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేసి ఆసక్తి ఉన్న అంశాలను చిత్రీకరించాలని సూచించారు. ఉత్తమ చిత్రాలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయురాలు ఈడే సత్యరాణి విద్యార్థులకు శతక పద్యాలు నేర్పించడంతో పాటు నీతి కథలు బోధించారు.

ఎండ తీవ్రం..రోడ్లు నిర్మానుష్యం

గుడివాడ టౌన్: వేసవి ప్రభావం పట్టణంలో మంగళవారం తీవ్రంగా ఉంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకావడంతో ప్రజలు వేసవి తాపానికి తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. రోడ్లపై ఒకటి రెండు వాహనాలు తప్ప ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఇంత మొత్తంలో ఉష్ణోగ్రతలు నమోదు కాలేదని స్థానికులు అంటున్నారు. భానుడి తాపానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు.

మొవ్వ: గత నాలుగు రోజులుగా ప్రతాపం చూపిస్తున్న ఎండ మంగళవారం ఉదయం 9గంటల నుంచి ఎండ తీవ్రత మరింత ఎక్కువైంది. ఉదయం 8గంటల నుంచే ఉష్ణోగ్రత క్రమేపీ పెరుగుతూ 40 నుంచి 44 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరుకుని నిప్పుల కొలిమిగా మారింది. ఈ అధిక వేడికి ఈదుడు గాలులు తోడవ్వటంతో చిన్నారులు, వృద్ధులు, పశువులు, పక్షులు అల్లాడిపోయాయి. సాయంత్రం 6 గంటలు దాటినా వడగాలులు వీయటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.



గుడివాడలో ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా మారిన రహదారి

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



గుడివాడరూరల్: గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో అనగాని వెంకటరమణ కోరారు. మండలంలోని బొమ్ములూరు గ్రామంలో గృహ నిర్మాణ లబ్ధిదారులతో సచివాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం అన్ని రకాల సహాయం అందిస్తుందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జి డీఈ అట్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రభుత్వంతో సహకరించి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో వెలుగు ఏపీఎం సాంబశివరావు, హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ డి.పృథ్వీ, పంచాయతీ కార్యదర్శి తాతారావు, లబ్ధిదారులు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రజలకు చేరువ చేయండి

మొవ్వపాలెం (మొవ్వ): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌ను గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువ చేయాలని 104 మచిలీపట్నం డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కాలారి శ్రీనివాస పెరుమాళ్లు సూచించారు. మొవ్వ మండలం మొవ్వ పాలెం గ్రామంలో జరిగిన మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం, 104 సంచారవైద్య శిబిరాన్ని శ్రీనివాస పెరుమాళ్ళు సందర్శించి వైద్య సిబ్బందికి పలు సూచనలు అందచేశారు. ఉదయం శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులు అందచేసిన వైద్య బృందం మధ్యాహ్నం ఇంటికే పరిమితమైన రోగులను గుర్తించి ఇళ్ళకు వెళ్లి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరం ద్వారా 52 మంది డాక్టర్ నిహారిక వైద్యసేవలు అందించగా హెల్త్ సూపర్వైజర్ విజయదుర్గ, ఏఎన్‌ఎం శివపార్వతి, డేటా ఆపరేటర్ కైల కోమలి, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

మండవల్లి: మండవల్లిలో సర్పంచ్ మెండా ఝాన్సీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విగ్రహం వద్ద, స్టేషన్‌రోడ్డు వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మెండా సురేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జ్వరాలపై ఆందోళన వద్దు



కాలువ కట్టను పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి రామారావు, డాక్టర్ సాయిప్రసన్న



కైకలూరు ర్యాలీలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎంపీపీ కృష్ణ తదితరులు

జిల్లా మలేరియా అధికారి రామారావు

తోట్లవల్లూరు: జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారి బి.రామారావు తెలిపారు. తోట్లవల్లూరు శివారు కలాసుమాలపల్లిలో మంగళవారం ఆయన పర్యటించారు. ఆరోగ్య సిబ్బందిని మూడు బృందాలుగా ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలో జ్వరాలు ప్రబలాయన్న ప్రచారంపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న ఆధ్వర్యంలో జరిపిన ఇంటింటి ఫీవర్ సర్వేలో కేవలం ఒక్కరు మాత్రమే జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించామని చెప్పారు. తాగునీటిని క్లోరినేషన్ చేయటంతోపాటు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రామారావు పేర్కొన్నారు. జ్వర లక్షణాలతో బాధపడే వారికి తక్షణ వైద్యసేవలు అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న, సబ్ యూనిట్ అధికారి శ్రీనువాసు, సీహెచ్‌ఓ కోటేశ్వరమ్మ, ఎంపీహెచ్‌ఈఓలు మాణిక్యం, పీవీ శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది పద్మావతి, కృష్ణవేణి, కమలాక్షి, ఇందిర, ప్రసన్న, శివరామకృష్ణ, రత్నం, నందేశ్వరరావు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తోట్లవల్లూరు: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా మలేరియా అధికారి బి. రామారావు సూచించారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా తోట్లవల్లూరులో మంగళవారం ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని రామారావు తెలిపారు. నీరు నిలువ ఉన్న ప్రదేశాల్లోనే డెంగీ వ్యాధికి సంబంధించిన దోమలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న, సబ్ యూనిట్ అధికారి శ్రీనువాసు, సీహెచ్‌ఓ కోటేశ్వరమ్మ, ఎంపీహె చ్‌ఈఓలు మాణిక్యం, శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

కైకలూరు: డెంగీ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏలూరు జిల్లా ట్రైనీ అసిస్టెంటు కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. సీతెనపల్లి, కొల్లేటికోట, కైకలూరు సీహెచ్‌సీల ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మంగళవారం కైకలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) వద్ద ఆయన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అపూర్వ భరత్ మాట్లాడుతూ వైద్యులు సమన్వయంతో పనిచేసి డెంగీ నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగీ ప్రాణాంతక వ్యాధి కాదని, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అడవి కృష్ణ సూచించారు. సీహెచ్‌సీ నుంచి పెద్ద మసీదు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. సీహెచ్‌సీ సూపరింటెండెంటు రాంబాబు, తహసీల్దారు బి.మురళీకృష్ణ, పీహెచ్‌సీల వైద్యులు హేమలత, శంకర్, సబ్ యూనిట్ ఆఫీసరు పీఎస్ఎస్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ఎఎస్ఎన్ఎస్ మూర్తి, జి.శ్రీనివాసరావు, వినయ్, నాగమణి, కరుణ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. కలిదిండి పీహెచ్‌సీ వద్ద డాక్టర్లు ప్రసాద్, జాహ్నవి ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవాన్ని నిర్వహించారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది సీహెచ్ కృష్ణకిషోర్, నాగమణి, కట్టా శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

'ఉపాధి' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా హౌసింగ్ పీడీ సూర్యనారాయణ

గుడివాడరూరల్: ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ సూర్యనారాయణ అన్నారు. మండలంలోని మోటూరు గ్రామంలో ఉపాధిహామీ పథకం పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ముందుగా మొక్కల పెంపకం పనులను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పంట బోదె తవ్వకం పనులను సందర్శించారు. కూలీలకు ఏర్పాటు చేసిన టెంట్, ఆరోగ్య కిట్, ఓఆర్ఎస్ ఎనర్జీప్యాకెట్లు తదితర వసతులపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. రైల్వేస్టేషన్ రోడ్‌లో ఉన్న జగనన్న హౌసింగ్ లేఅవుట్ గృహ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతి వ్యక్తి ఉపాధిహామీ పథకంతో లబ్ధిపొందాలన్నారు. గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చే మెటీరియల్‌ను సక్రమంగా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఉప సర్పంచ్ వీరనరసింహారావు, ఉపాధి హామీ ఈసీ రామకృష్ణ, టీఏ రమేష్, హౌసింగ్ ఏఈ పృథ్వీ, పంచాయతీ కార్యదర్శి జనార్ధనరావు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ కూలీలకు సూచనలు చేస్తున్న సూర్యనారాయణ

స్పందన పిటీషన్‌పై ఆర్డీఓ విచారణ

గుడివాడ టౌన్ (నందివాద): స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుపై ఆర్డీఓ పద్మావతి విచారణ చేపట్టారు. మంగళవారం నందివాద మండలం రుద్రపాక గ్రామానికి చెందిన మీగడ వీర్రాజు తన భూమి సమస్య పరిష్కరించాలంటూ స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిని పరిశీలించేందుకు ఆర్డీఓ గ్రా మంలో పర్యటించారు. మొత్తం 80 ఎకరాల చెరువులో గల వీర్రాజు భూమికి సంబంధించిన వివరాలు అడంగల్‌లో నమోదుకాలేదని ఫిర్యాదు చెయ్యడంతో ఆర్డీఓ పంచనామా నిర్వహించారు. అనుభవ రైతులతో చర్చించారు. మొత్తం చెరు వులోని రైతుల వివరాలను సేకరించి వాటిని సర్వే చేసి నివేదికను సమర్పించాల్సిందిగా సర్వే యర్‌కు సూచించారు. చెరువులో భూమి ఉన్నట్లు నిర్ధారణ అయితే అడంగల్‌లో వీర్రాజుపేరు న మోదు చేస్తామని ఆర్డీఓ పద్మావతి తెలిపారు. తహసీల్దార్ భవన్నారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వేస్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు

గుడివాడరూరల్: గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తటివర్రు పంచాయతీని మంగళవారం ఆయన సందర్శించారు. గ్రామ ప్రధాన తాగునీటి చెరువును పరిశీలించారు. గ్రామంలో తాగునీటి సరఫరాపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో తాగునీటిని జాగ్రత్తగా వాడుకోవాలని ప్రజలకు సూచించారు. సిబ్బంది తాగునీటి సరఫరాపై దృష్టిపెట్టి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి ఆర్‌వీ కృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ సేవలు భేష్

గుడివాడ టౌన్: గుడివాడ బాపూజీ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని ప్రపంచ బ్యాంక్ టీమ్ సభ్యుడు డాక్టర్ సందేష్ అన్నారు. ఆయుష్ భారత్ ప్రోగ్రామ్ పనితీరును పరిశీలించేందుకు ఆయన మంగళవారం బాపూజీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీలు చేశారు. రోగుల వివరాల రికార్డులు, సేవలు అందుతున్న వివరాలపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయుష్ భారత్ ఐడీ నంబర్లు పంపిణీ చెయ్యడంలో బాపూజీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉందని అన్నారు. 90 శాతం మంది అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని రోగులకు ఈ కార్డులు అందజేసి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ సి.సుదర్శన్‌బాబు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యుడు డాక్టర్ గంట టిన్సన్, సీసీ శాస్త్రి, సీఓ రామారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న డాక్టర్ సందేష్

కొనసాగుతున్న కల్యాణ మహోత్సవాలు

గుడివాడ టౌన్: స్థానిక బేతవోలులో శ్రీ గంగాపార్వతీ సమేత ఆనందేశ్వర స్వామి దేవస్థానంలో కల్యాణ మహోత్సవాలు మంగళవారం కూడా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో బలిహరణ హోమం నిర్వహించారు. భక్తులు కోట పద్మనాభ శ్రీవాసుకి పూర్ణ పద్మజ దంపతులు పూజలో హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడు తూ ఈనెల 19వ తేదీన ఆలయంలో దివ్య కల్యాణ మహోత్సవం జరుగుతుందని కల్యాణ మహోత్సవంలో భాగంగా ప్రతిరోజు ఈహోమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సీతంరాజు వెంకట సీతారామాంజనేయ దాసు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలి

ముదినేపల్లి రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియకు మండలంలోని ఉపాధ్యాయులు మంగళవారం శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో బడిఈడు పిల్లల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, దుస్తులు, పుస్తకాలు పంపిణీ, అమ్మఒడి పథకం అమలు చేస్తున్నటు తెలిపారు. వాడవల్లి, నరసన్నపాలెం, చినపాలపర్రు, కొరగుంటపాలెం తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులు పర్యటించారు.

కైకలూరు: సీఎం వైఎస్ జగన్ కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దారని కైకలూరు ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత అన్నారు. కొత్త పేట ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించాలంటూ నిర్వహించిన ప్రచారంలో మాట్లాడారు. హమీద్, దండే రవిప్రకాష్, హెచ్‌ఎం ఆస్మా భేగం, అధ్యాపకులు జకావుల్లా, షేక్ ఆరిఫా, సలీమా భేగం పాల్గొన్నారు.

నేడు అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

గుడివాడరూరల్: గుడివాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ పోస్టులకు ఈనెల 17న ఆర్డీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సీడీపీవో విజయఫ్లోరెన్స్ మంగళవారం తెలిపారు. కార్యకర్త–1 పోస్టు, 5 సహాయకుల పోస్టులకు ఉదయం 9గంటల నుంచి ఇంటర్వ్యూలు ఉంటాయి. దరఖాస్తు చేసినవారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.